01ATP20F_01ATP20F.qxd 20-02-2025 PM 11:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

కల్తీ కల్లు తయారీ స్థావరాలపై దాడులు

పట్టుబడిన కల్తీ కల్లు బాటిళ్లు

- దాడులు జరిపిన అమరావతి నుండి వచ్చిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు.
- ప్రమాద కరమైన అల్ఫాజోమ్ ప్యాకెట్లు క్లోరల్ హైడ్రేట్ రసాయనాలు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు.
- కల్తీ కళ్లు తయారీలో దొరకిన కెమికల్స్‌ను బహిర్గతం కాకుండా ఆపేందుకు ప్రయత్నిస్తున్న ఒక ముఖ్య పాత్రికేయుడు, రాజకీయ నాయకులు.

రాయదుర్గం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లో ఒక తోటలో గత కొంతకాలంగా విపరీతంగా విషపూరితమైన కల్తీకళ్లు తయారు చేస్తూ విక్రయాలు జరుపుతున్నారు. రాయదుర్గం నుంచి కర్ణాటకకు కూడా సరఫరా చేస్తుండగా బళ్ళారి పోలీసులు పట్టుకొని బళ్లారిలో కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ కల్తీ కళ్లు తయారీ అనంతరం రాయదుర్గం నియోజకవర్గంలో పలు ప్రదేశాల్లో చిన్న రేకుల షెడ్డులలలో కల్తీకల్లో వ్యాపారం కొనసాగుతోంది. పత్రికల్లో మీడియాలో పలుమార్లు ప్రశ్నించినా క్రితం లేకుండా పోయింది. అయితే ఈ రోజు ఏకంగా కల్తీ కళ్ళు నిర్వహిస్తున్న ముఖ్యస్థావరాలపై అమరావతి టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు జరిపి కల్తీ కళ్ళు తయారీలో ఉపయోగించే కెమికల్స్‌ను పట్టుబడినట్లు సమాచారం. కల్తీకల్లు నిర్వాహకుడితో పాటు ఒక ప్రముఖ పాత్రికేయుడు, పాటు ముఖ్య రాజకీయ నాయకులు, పాత్రకూడా ఉన్నట్లు సమాచారం. పట్టుబడిన కల్తీకల్లు నిజరూపాలను బయటకు రానీయకుండా ఉదయం నుండే కేసులు మాఫీ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారని సమాచారం. కేసు నమోదు చేస్తారా లేదా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వెళ్తారా అనేది వేచి చూడాలి.

బీటీపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా

సాగునీరు అందించే పనులపై ఎమ్మెల్యే సమీక్ష

- రూ.120 కోట్లు మంజూరు చేస్తే ల్యాండ్ అక్విజిషన్ రైతులకు చెల్లింపులు పూర్తి
- 186 ఎకరాల సేకరణకు చర్యలు - కళ్యాణదుర్గం 114 చెరువులకు నీరుస్తే బంగారు పంటలు
- ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులపై రెవెన్యూ, హెచ్ ఎన్ ఎస్ ఎస్, సివిల్ అండ్ మెకానికల్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యాలు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కరువుకు కాణాచి అయిన కళ్యాణ్ దుర్గం ప్రాంత రైతుల ఆకాంక్షల మేరకు బిటిపి కొందుర్పి బ్రాంచ్ కెనాల్ నిర్మాణం ద్వారా కాలువలను నిర్మించి 114 చెరువులకు సాగునీరు అందించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. గురువారం ప్రజావేదికలో రెవెన్యూ హెచ్ ఎన్ ఎస్ ఎస్ మెకానికల్ సివిల్ ఇంజనీర్లతో కూడిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంయుక్త ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గం ప్రాంత చెరువులకు సాగునీరు అందించే కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ్ దుర్గం ప్రాంతానికి సాగునీరు అందిస్తే కష్టపడే మనస్తత్వం ఉన్న రైతులు బంగారు పంటలు పండిస్తారని పేర్కొన్నారు. అందుకే 114 చెరువులకు సాగునీరు అందించే ప్రయత్నానికి తీవ్రమైన కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ ఇప్పటికే ల్యాండ్ అఫిషియన్ పనులను పూర్తి చేశామని ఇంకా ఎక్కడైనా అవతారమైన చోట్ల ల్యాండ్ అక్విజేషన్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ 2 అధికారి మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గం ప్రాంతా చెరువులకు సాగునీరు అందించేందుకు 1496 ఎకరాల భూమి అవసరం అవుతుందని ఇప్పటివరకు 829 ఎకరాలను సేకరించినట్లు తెలిపారు. మరో 450 యొక్క ఎకరాలకు ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు వివరించారు.

ఇంకా 186 ఎకరాలను సేకరించాల్సి ఉందని పేర్కొన్నారు. కాలువలకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించేందుకు 60 కోట్ల మేలుకు అప్లోడ్ చేసేందుకు వివరాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 60 వేల కోట్ల రూపాయలకు ప్రతిపాదన పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 120 కోట్లు నిధులు మంజూరు చేస్తే ల్యాండ్ అక్విజిషన్ పనులు పూర్తి అవుతాయని తెలిపారు. నాలుగు నెలలుగా సాంకేతిక సిబ్బంది కృషిచేసి కాలువల నిర్మాణం కోసం పెగ్ మార్కింగ్ పూర్తి చేశామని సివిల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ వ్యవస్థ కూడా అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 173 స్ట్రక్చర్ లు నిర్మించాల్సి ఉందని వీటిలో 43 స్ట్రక్చర్ లో నిర్మాణం పూర్తి అయినట్లు తెలిపారు. బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశించారని ఆ కోణంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ల్యాండ్ అక్విజిషన్లో పూర్తి అయినచోట పనులు ప్రారంభించేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత దేవినేని అవినాష్ తోపాటు సంబంధించిన శాఖ అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.

విరివిగా రుణాలు ఇవ్వండి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

హాజరైన బ్యాంకర్లర్లు, సంబంధిత అధిఆకరులు

పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బ్యాంకర్లు జిల్లాలోని రైతులకు, చేనేత కార్మికులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అర్హులైన ప్రజలకువిరివిగా రుణాలు అందివ్వాలని కలెక్టర్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరమున కు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీ క్షసమావేశం నిర్వహించి పలుసూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్‌డిఎ పిడి, మెప్మా, బ్యాంకర్లతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడానికి లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. పిఎం విశ్వకర్మ శిక్షణ పూర్తి చేసిన లబ్ధిదారులు 2000 మంది ఉన్నారు వారికి అర్హత మేరకు రుణాలు అందించడానికి లీడ్ మేనేజర్‌కు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే మంగళవారం లోపల నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాబార్డ్ ఆధ్వర్యంలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో వాటికి సంబంధించిన సమావేశాలు త్వరలో త్వరలో నిర్వహించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు.బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన లక్ష్యాలను 100 పూర్తి చేయాలని, లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. అర్హత గల పశుసంవర్ధక మరియు మత్స శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్జీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే సమావేశంలో వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు లేఖల ద్వారా బ్యాంకర్ల యొక్క పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంక్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి గంగాధర్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిక్కీ ప్రతినిధి వెంకట్ రమణగిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ప్రభుత్వ భూమి వివాదమే హత్యకు కారణం - వివరాలు వెల్లడించిన డిఎస్‌పి శ్రీనివాస్

అరెస్ట్ అయిన ముద్దాయిలను చూపుతున్న పోలీసులు

గుంతకల్లు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గత ఐదు రోజుల క్రితం జరిగిన యూట్యూబర్ భోగాల తిరుమలరెడ్డి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ప్రభుత్వ భూమి వివాదమే హత్యకు కారణమని తెలిపారు. ఈ మేరకు గురువారం కసాపురం పోలీసుస్టేషన్ ప్రాంగణంలో డిఎస్‌పి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. మండలంలోని సంఘాల గ్రామానికి చెందిన ముద్దాయి జీవన్‌కుమార్ తనకున్న నాలుగు ఎకరాల పొలం పక్కనే వున్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నాడని తెలిపారు. బివిఆర్ న్యూస్ టుడే యూట్యూట్ ఛానెల్ నిర్వహిస్తున్న తిరుమలరెడ్డి ప్రభుత్వ భూమిని ఎలా సాగు చేసుకుంటావని అభ్యంతరం తెలిపాడని పేర్కొన్నారు. భూమిని సాగు చేసుకుంటున్న విషయాన్ని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసి డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. దీంతో ఇద్దరి మధ్య వివాదం పెరిగి పెద్దదైందన్నారు. తిరుమలరెడ్డిని అడ్డు తొలగించుకోవాలని బావించిన జీవన్‌కుమార్ అదే గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు, కసాపురం గ్రామానికి చెందిన బోయ రామన్నల సహాయంతో ఈనెల 17వతేదీ ఉదయం 7.45 గంటల సమయంలో సొంత పొలానికి బైకుపై వెళుతున్న తిరుమలరెడ్డిని ట్రాక్టర్‌తో బలంగా గుద్ది హంద్రీనీవా కాలువలో పడవేశారన్నారు. మృతుని భార్య కామేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయిలను గురువారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక ట్రాక్టర్, మోటర్‌సైకిల్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ టిపి వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు. కేసు ఛేదింపులో ప్రతిభ చూపిన హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్‌కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, అంజి, నూర్‌అహ్మద్‌లను డిఎస్‌పి అభినందించారు.

మహిళపై అనంతలో దాడి

పరిస్థితి విషమం

అనంతపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)

దాడిలో గాయపడ్డ మహిళ

అనంతపురం నగరంలోని పాతూరులో ఓ వివాహితపై గుర్తుతెలియ వ్యక్తులు గురువారం రాత్రి వేడి కొడవలతో దాడి చేయడంతో విషమ పరిస్థితులు ఉన్న ఆమెను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం.. దాడికి గురైంది సింగనమల్ నియోజకవర్గం నార్పల మండలం బొందలవాడ కు చెందిన హేమలతగా చెబుతున్నారు.. ఈ దాడి వెనుక కారణాలేంటి? ఎవరు చేసి ఉంటారు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. వేట కొడవలితో దాడి చేసిన వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.. ఆర్థిక కారణాల వల్లన ఇతర కారణాల అనేది పోలీసుల దర్యాప్తులో తేలనుంది..

రాష్ట్రంలో తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు ఆద్య కార్యక్రమానికి శ్రీకారం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ట్రైనీ కలెక్టర్ వినూత్న, ఎస్పీ రత్న

రామగిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

బాలికల శక్తిని తెలియజేస్తూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్రంలో తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు ఆద్య అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నసనకోట ఎంజెపి పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, ట్రైనీ కలెక్టర్ వినూత్న, ఇతర అధికారులు, మేధావులు హాజరయ్యారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రేమ, వ్యామోహాలు, సోషల్ మీడియా వంటి వాటికి ఆకర్షితులు కాకుండా అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. బాలికలపై ఎవరైనా కనెవ్నత్తి చూడాలంటే భయపడే విధంగా రాష్ట్రంలో పోలీసులు కీచకులను ఎన్కౌంటర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బాలికలు చిన్న వయస్సులోనే ప్రేమ ఇతర వాటిపై ఆకర్షితులు కాకుండా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనుక్షణం తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ అన్నది అరచేతిలో అద్భుతమని, అదే మీకు శాపంగా మారకుండా

బాలికలతో ఎమ్మెల్యే, ఎస్పీ, ట్రైనీ క లెక్టర్ ఇతర అధికారులు

చూసుకోవాలన్నారు. టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించాలన్నారు. బాలికల రక్షణ కోసం పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని, సైబర్ క్రైమ్ డ్రగ్స్ వంటి వాటిపై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రైనీ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అమ్మాయిలను చదివిస్తుంటారని వారి నమ్మకాలను వమ్ముచేయకుండా మీరు చదువుకోవాలన్నారు. ఒక్కరు తప్పు చేసినా ఆ ప్రభావం మొత్తం మీ పాఠశాల, గ్రామాలపై పడుతుందని ఆమె అన్నారు.

సకాలంలో పి4 మోడల్ సర్వే చేపడతాం

- వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎస్ కె.విజయానంద్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎస్ కె.విజయానందన్‌కు వివరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఏపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం ఏపిపిఎస్‌సి, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 మోడల్ సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, జిల్లా వారీగా పెర్ఫోర్మెన్స్ ట్రాకింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పి4 మోటర్ సర్వే సకాలంలో ప్రతిష్టాత్మకంగా చేపడతామన్నారు. ఈ నెల 20నుండి మొదటి దశలో జిల్లాలో పి4 మోడల్ సర్వే మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో మండల, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు భాగస్వామ్యం చేశామన్నారు. సకాంలో సర్వే చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 23న ఆదివారం నిర్వహించే ఏపిపిఎస్‌సి, గ్రూప్-2 పరీక్షలకు జాయింట్ కలెక్టర్ ఓవరాల్ ఇన్‌చార్జ్‌గా వుంటారన్నారు. పరీక్షల కోసం అవసరమైన స్టేషనరీ చెక్ లిస్టు ప్రకారం సిద్ధంగా వుంచుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే 14 వెన్యూ కేంద్రాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 1 నుండి 20వతేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం త్వరగా ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు డిఆర్ఓ ఇన్‌చార్జ్‌గా వుంటారన్నారు. పరీక్షల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసి టివి కెమెరాలను అన్ని కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాటుచేసేలా చూడాలన్నారు. పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ తిప్పేనాయక్, డిఇఒ ప్రసాద్‌బాబు, డివిఈఒ వెంకటరమణనాయక్, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిపిఒ నాగరాజునాయుడు, సిపిఒ అశోక్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, ఏపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ఎస్ షరీఫ్, ఎస్ఒలు శంకర్‌రావు, ఆరోగ్యరాణి, నాగభవాని, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, ఆర్కియాలజీ ఏడి రజిత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్షరాస్యత పెంపునకు " ఉల్లాస్ "

4 >>

ఇట్లైతే బతకలేమన్నో..!

పెద్దవడుగూరు(తాడిపత్రి),ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

"హలో అన్నా..పెద్దారెడ్డన్నా..తాడిపత్రి వాళ్లు చెట్లు నాటుతాంటే సైట్లోకి నీళ్లు తోలేందుకు నేను నా తమ్ముడు పోతాంటే నాగేశ్వరరెడ్డి, ప్రకాష్‌రెడ్డిలు రాడ్లు, కొడవళ్లతో దాడిచేసి తీవ్రంగా కొట్టారన్నా..మీరే చూడండి అన్నా..ఇట్లైతే బతకలేమన్నో.." అంటూ వైసీపీ కార్యకర్త భాస్కరరెడ్డి విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ చర్చనీయాంశంగా మారింది. మంగళవారం సాయంత్రం పెద్దవడుగూరు మండలం అప్పేచెర్లలో చోటు చేసుకున్న ఈసంఘటన మరోసారి ఉద్రిక్త పరిస్థితికి అద్దం పట్టింది. రాడ్లు, కొడవళ్లు, బండరాళ్లతో తమను చంపేందుకు కూటమి పార్టీకి చెందిన చిక్కెం నాగేశ్వరరెడ్డి,ప్రకాష్‌రెడ్డి మరో ఇద్దరు కలిసి ప్రయత్నించారంటూ తమ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి మొరపెట్టుకుంటూ భాస్కరరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ కార్యకర్తల దీనావస్థకు అద్దం పట్టింది. తాగేందుకు మంచినీళ్లు కూడా దక్కని దుస్థితిలో దాహమంటూ అలమటిస్తూనే పోలీసులను ఆశ్రయించాల్సిన దుస్థితిలో బాధితులు పోలీసులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో అత్యంత సమస్యాత్మక గ్రామమైన అప్పేచెర్ల గత దశాబ్ధ కాలంగా కక్షలతో రగిలిపోతుండటం, పోలీసు పికెట్ ఏర్పాట్లు చేయడం, అయినా తరచూ ఘర్షణలు పునరావృతమవుతూనే ఉండటం ఇక్కడి శాంతి భద్రతల దుస్థితికి అద్దం పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడిన భాస్కరరెడ్డి

ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

జిల్లా జర్నలిస్టుల సమస్యల కోసం తనదైన శైలి లో పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఎ. పి. యు. డబ్ల్యు. జె) సంఘం డైరీ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు బుధవారం అనంతపురంలో లోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పయ్యాల ప్రవీణ్, అయూబ్ ఇతర సీనియర్ జర్నలిస్టులు ఆర్ భోగేశ్వర్ రెడ్డి, రఘురామారావు, కే పి కుమార్, చలపతి, జయరాం తదితరులు ఉన్నారు.. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను , సీనియర్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్య గురించి ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు.. జర్నలిస్టుల అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం ఎప్పుడు పనిచేస్తుందని, జర్నలిస్టుల సమస్యలను తమవంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించారు..

రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యుడు కాలవ శ్రీనివాసులును సన్మానిస్తున్న అనంతపురం యూనిట్ వార్త బృందం.. చిత్రంలో అనంతపురం యూనిట్ వార్త మేనేజర్ బి. మధుసూదన్, బ్యూరో ఇంచార్జి ఆర్. భోగేశ్వర్ రెడ్డి, ఏడివిటీ జిల్లా ఇన్చార్జి శ్రీధర్ ఉన్నారు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్న వార్త జాతీయ దినపత్రిక అభ్యున్నతికి చేయూత నివ్వాలని, జర్నలిస్టులకు తమ వంతు అండగా నిలబడాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులును కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

గ్లోబల్ మొబైల్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రిబ్బన్ కట్‌చేసి షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

పట్టణంలోని టీ సర్కిల్లో బాబాకు చెందిన గ్లోబల్ మొబైల్ షోరూం ను ఎమ్మెల్యే అమిలినేని నరేంద్ర బాబు లాంచనంగా ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముస్లిం సోదరులు, షోరూం నిర్వాహకుడు బాబా ఘన స్వాగతం పలికారు. అనంతరం షోరూం పరిశీలించి నాణ్యమైన వస్తువులు కస్టమర్లకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు

పట్టణంలో బీజేపీ నాయకుల సంబరాలు

సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

రాయదుర్గం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

పట్టణంలోని వినాయక సర్కిల్లో బీజేపీ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. కార్యవర్గ సభ్యురాలు జింక వసుందర, అంబాజి రావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీలో మహిళా ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బీజేపీ మునుముందు ప్రజల్లోకు దూసుకుపోతోందని వారు పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఉరి వేసుకుని వ్యక్తి మృతి..

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సిద్దాపురం తాండాకు చెందిన వి.లోకేష్ నాయక్ (29) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాల మేరకు సిద్దపురం తాండాకు చెందిన తావునాయక్ కుమారుడు వి.లోకేష్ నాయక్ గత పది సంవత్సరాలు క్రితం జ్యోతి బాయి తో వివాహం జరిగిందన్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్నారు. గత కొన్ని రోజులుగా బి.లోకేష్ నాయక్‌కు అప్పుడప్పుడు తట్టుకోలేని కడుపునొప్పి వస్తుండేదని బాద పడుతుండేవాడని తెలిపారు. భార్య జ్యోతి బాయ్ వంటింట్లో వంట చేస్తుండగా సుమారు ఉదయం 6 గంటల సమయంలో దేవుని ములగల సిమెంట్ కమాను కి ఉరి వేసుకోవడం చూసిన భర్య గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారి సహాయంతో అతన్ని కిందకిదింపి బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారన్నారు. అయితే డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటన పై భార్య జ్యోతి బాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

డెంగ్యూ వ్యాధి పై ప్రజలకు అవగాహన

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యునిట్ అధికారి నాగేంద్రప్రసాద్

దోమకాటు వల్ల వచ్చే డెంగ్యూ ప్రాణాంతకం కావచ్చునని తెలిక పాటు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దాని నుండి రక్షణ పొందవచ్చునని మలేరియా సబ్ యునిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కాల్వలో దోమల లార్వా వినారణకై అబెట్ మందును పిచికారి చేయించారు. ఇళ్లల్లో దెమల నివారణకు పైరిత్రం మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ ని కలిగించే ఏడిస్ ఈజిప్టి దోమ మన ఇంటి పరిసరాల్లో ని డ్రమ్ములు, తొట్టెలు వంటి మంచినీటిలో మాత్రమే గుడ్లు పెడుతుందని అందువల్ల వారానికి ఒకసారి మన ఇంటి పరిసరాలలోని నీటి నిల్వలు అన్నింటిని పారబోసి ఒక పొడి బట్టతో తుడుచి గంటసేపు ఆరబెట్టి కోవడం వల్ల దోమ లార్వాలను పూర్తిగా నాశనం చేయవచ్చునని తెలియజేశారు. ఇంటి పరిసరాలలో దోమ నిలయాలైన కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు, టైర్లు వంటి వాటిని ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి లోపలు దోమలు రాకుండా కిటికీలకు మెస్సులు బిగించుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా సమీప ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఉచితంగా చికత్స తీసుకోవాలని, డెంగ్యూ నిర్ధారణ పరీక్ష ప్రభుత్వాసుపత్రి అనంతపురం నందు మాత్రమే అందువల్ల డెంగ్యూ అని అనుమానించిన వెంటనే అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్ళడం వల్ల ఆరోగ్యాన్ని, సమయాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీ షబానా, ఎంఎల్‌హెచ్పి ప్రమీల, ఆశా కార్యకర్త అరుణ బాయి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కంబదూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలం లోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల యందు 2025-2026వ విద్యా సంవత్సరానికై ,5 వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరాని కోసం ప్రవేశ పరీక్ష కు విద్యార్థినిల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది మార్చి 6 వరకు ఉంటుందని ఆమె తెలిపిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్6న ఉంటుందని తెలియజేశారు.

మటకరాయుళ్లు అరెస్ట్

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మటక రాయుళ్లను అరెస్టుచేసి మట్కాచీటిలు, నగదు, బాల్‌పెన్‌నులను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం డి.హీరేహాళ్ ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అందిన సమాచారం మేరకు డి.హీరేహాళ్ మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామానికి చెందిన ఏకాంతరెడ్డి, నాగలాపురం గ్రామానికి చెందిన ఎర్రిస్వామి, నారాయణ, లాలుస్వామి, కల్యం గ్రామానికి చెందిన బోయ లక్ష్మణ్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.64,865నగదు, మట్కా చీట్టీలను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

అర్హులందరికీ రుణాలు అందించండి

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

బ్యాంకర్లతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్

వివిధ కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను అర్హులందరికీ అందేలా అధికారులు, బ్యాంకర్లు కృషి చేయాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ అన్నారు గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బ్యాంకర్ల సమావేశం ఇంటర్వ్యూ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొని బ్యాంకర్లకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ పేదవారికి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలను విడుదల చేసిందని బ్యాంకర్లు లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా రుణాలు అందించాలని ఆదేశించారు లబ్ధిదారులు సబ్సిడీ రుణాలను జీవనోపాధి కొరకు వినియోగించుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరి ఆర్థిక స్వలంబనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యమని అన్నారు

శివరాత్రి ఉత్సవాలకు నాయకులకు ఆహ్వానం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్

లేపాక్షిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాలకు గురువారం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామనందన్ పలువురు నాయకులను వేరు వేరుగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు ఇందులో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే,వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వైసిపి ముఖ్యనేత నవీన్ నిశ్చల్, వైసీపీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, వైసిపి నాయకురాలు మధుమతి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులకు ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు వర్గాలకు అధికంగా లేపాక్షి మహాశివరాత్రి ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులనని స్వయంగా వెళ్లి అందరికీ ఆహ్వాన పత్రిక అందజేశారు.

వైయస్సార్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హిందూపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

క్రీడాకారులతో మాట్లాడుతున్న వేణు రెడ్డి

వైయస్సార్ వెంవెూరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం వైసిపి నాయకుడు వేణు రెడ్డి ప్రారంభించారు హిందూపురం పట్టణ పరిధిలోని మోతుకుపల్లి వద్ద వైసిపి నాయకులు షబ్బీర్, దాదా పీర్, షాహిద్, థౌసిఫ్, ఇర్ఫాన్, నయాజ్ తదితరులు ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్ను వైసిపి నాయకుడు వేణురెడ్డి ప్రారంభించారు ఈ టోర్నమెంట్ కు సంబంధించి ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది ఫైనల్ లో విజేతలుగా నిలిచిన వారికి 30,000, రెండవ స్థానంలో నిలిచిన వారికి 20 వేల రూపాయలను వైసిపి నాయకుడు వేణురెడ్డి అందించనున్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబిఉల్లా, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వేపులపర్తి సబ్ స్టేషన్ లో మొదలైన కరెంటు కోతలు

ఎండిపోతున్న పొలాలు

బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వేపులపర్తి సబ్‌స్టేషన్ దృశ్యం

వ్రభుత్వాలు మారినా రైతుల సమస్యలు తీరలేదు బ్రహ్మ సముద్రము మండల పరిధిలోని వేపులపర్తి గ్రామము నందు గల సుబస్టేషేషన్ దీన గాథ ఎవ్వరు పట్టించుకొనే పరిస్థితుల్లో లేదు ఈ వేపుల పర్తి సబ్ స్టేషన్ కు కరెంటు రావడానికి ఉడే గోళంనుండి 5 సబ్ స్టేషన్ లు దాటుకొని రావాలి మొత్తం లోడ్ అంతా ఈ సబ్ స్టేషన్ల కే సరిపోతుంది ఇక వేపుల పర్తి సబ్ స్టేషన్ గతే మిటి ఈ సబ్ స్టేషన్ నందు 6 ఫీడర్లు కలవు రెండు ఫీడర్లకు ఒకసారి విద్యుత్ ఇస్తే సమయం పాటించవచ్చు కానీ వచ్చే లోడు ఒక్క ఫీడర్ కే సరిపోతుంది మిగతా ఫీడర్ల గటేమిటి ప్రతి సారి వేసవిలో ఈ సమస్య రైతులకు తప్పటంలేదు ప్రతి సారి రైతులు ధర్నాలు చేయడం అధికారులు ఏదో ఒక కుంటి సాకు చెప్పి తపించుకోవడం పరిపాటిగా మారుతుంది.గత 8నెలల కిందట ధర్నా చేయగా అధికారుల డిఈ శేషాద్రిగారు. ఎడి శ్రీనివాసులు ఏ.ఈ బాలచందర్ రైతులకు సర్ది చెప్పి రెండునెలలలో మీకు శాస్వత పరిష్కారం చూపుతామని . ఉడే గోళం నుండి డైరెక్టుగా వేపల పర్తికి క్రొత్త లైన్ అంజురయిందని తొందరలో పనిప్రారంభిస్తామని చెప్పినారు 8నెలలు గడిచినా పనిని ప్రారంభించింది లేదు మాయొక్క సమస్య తీరిందిలేదు గతరెండు రోజులుగా విద్యుత్ లేక పొలాలు ఎండిపోతున్నాయి మూడు రోజులుగా కేవలం ఒకటి.రెండుగంటలు పొలాలకు విద్యుత్ఇస్తే పంటలు.ఎలాపండించుకోవాలని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వేలకు వేలు అప్పులు చేసి పంటలు పెట్టామని అవి ఎండిపోతే మా పరిస్థితి ఏమిటని.రైతులు కొట్టొమిట్టడుతున్నారు.ఇకనైనా అధికారులు పాలకులు స్పందించి మాయొక్క సమస్యలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

9మంది మట్కా బీటర్లు అరెస్ట్

రూ.1,82,345నగదు, మట్కా చీటీలు స్వాదీనం.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కణేకల్లు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, డి.హీరేహాళ్ మండలాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్లో మట్కా నిర్వహిస్తున్న 9మంది బీటర్లను పోలీసులు అరెస్టుచేసినట్లు రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో గురువారం స్థానిక విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మట్కాబీటర్ల నుండి రూ.1,82,345నగదు స్వాదీనంతో పాటు మట్కా చీటీలను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు నాలుగు మండలాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి మట్కా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

విలేఖర్లతో మాట్లాడుతున్న పోలీసులు

బిసి హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ ఆనంద్‌కుమార్

-వంట గది పరిశీలన..విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఆర్డీఓ

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వంట గదిని పరిశీలిస్తున్న ఆర్డీఓ ఆనంద్‌కుమార్

మండలంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్ గురువారం ఆకస్మికతనిఖీ చేశారు. హాస్టల్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి మరింత నాణ్యతగా వుండాలని సూచించారు. అనంతరం కూరగాయలను పరిశీలించి మరింత నాణ్యమైన కూరగాయలు హాస్టల్‌కు వచ్చే విధంగా సంబంధిత గుత్తేదారుకు సూచించాలని వార్డెన్‌కు తెలిపారు. విద్యాపరంగా ఉన్న సమస్యలను ఆరా

విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న ఆర్డీఓ

తీశారు. విద్యాపరంగా తమకు ఎలాంటి సమస్యలు లేవని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్ పరంగా సమస్యలు ఏవైనా వుంటే తమకు తెలపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యతోనే సమాజం అభివృద్ధి సాధ్యమన్నారు. వార్డెన్ ఓబుల్‌రెడ్డి, హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాల్సిన బాధ్యత సిబ్బందిపై వుందన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ఏమైనా సమస్యలు వుంటే ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆర్డీఓ ఆనంద్‌కుమార్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మిలు అల్పాహారం తీసుకున్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చెట్టుకు ఉరి వేసుకున్న దృశ్యం

మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తి మందుకు బానిసై జీవితంపై విరక్తి చెంది గురువారం లేపాక్షి పెద్దచెరువు కట్టపై చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ నరేంద్ర తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. అయితే ఇటీవల తనకు పెళ్లి కాలేదన్న కారణంతో తాగుడుకు బానిస అయినట్లు ఎస్ఐ తెలిపారు. బుధవారం సాయంత్రం తన తల్లి సాకమ్మతో వెయ్యి రూపాయలు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. రాత్రి మద్యం సేవించి పెద్దచెరువు కట్ట కింద వున్న శివాలయం సమీపంలో చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురంనప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాడెద్దులే రైతుకు శాపమాయెన

ఎద్దు పొడిచి రైతు మృతి

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మృతి చెందిన తిప్పయ్య

కాడెద్దులే రైతుకు శాపంగా మారిన ఘటన బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లి జరిగింది బోయ తిప్పయ్య తన ఇంటి ముందర తనకు చెందిన ఎద్దుల కు నీళ్లు పెడుతూ ఒక ఎద్దు తన కొమ్ముతో తన కడుపులోకి పొడిచి పైకి ఎత్తి కిందికి వేయగా అతనిని వెంటనే అనంతపురం సవేరా హాస్పిటల్ తీసుకువెళ్లారు అక్కడ చికిత్స చేసి 15వ తేదీ నా డిశ్చార్జ్ఐ ఇంటికి వచ్చిన రైతుకు 19. వ తేదీన తెల్లవారుజామున సుమారు మూడున్నర గంటలకు రక్తపు వాంతులు చేసుకోగా అతని వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొని వెళ్లారు డాక్టర్ గారి సలహా మేరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలని డాక్టర్ సూచించగా చికిత్స చేసిన డాక్టర్లు ఎద్దు పొడవడం వలన అతనికి అయినా బలమైన రక్త గాయం నుండి చికిత్సకు కోలుకోలేక అదే దినం సాయంత్రం 6:40 నిమిషాలకు చనిపోయాడు అని బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది తెలిపారు.

స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

ధర్మవరం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలను 15 మందిబ్యాంకు అధికారులు గురువారం నిర్వహించారు. మున్సిపాలిటీకి వివిధ కార్పొరేష్లకింద స్వయం ఉపాధి రుణాల కోసం 1900 మంది దరఖాస్తులు చేసుకున్నారని కమిషనర్ ప్రమోద్కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 1172 మంది హాజరయ్యారని ఆయన తెలి పారు. విద్యార్హత, కులధృవీకరణపత్రాలు, బర్త్ సర్టిఫికెట్ ఇతర పత్రాలను పరిశీలించారు. కాగా రాజకీయ నాయకుల సిఫారస్సులు ఉన్న వారినే బ్యాంకు అధికారులు చేశారు, కేవలం ఇంటర్వ్యూలు మొక్కుబడిగా చేశారని ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

హాజరైన అభ్యర్థులు

గంధంనేని కొండయ్య అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

టీడీపీ కార్యకర్త గంధం నేని కొండయ్య అనారోగ్యంతో మృతి చెందారనే విషయాన్ని తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పుట్టపర్తి మండలంలోని మామిళ్ల కుంట క్రాస్ లో గంధం నేని కొండయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ గ్రామానికి విచ్చేసి కొండయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ యజమాని మృతితో శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే ఓదార్చి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు దూరంగా ఉండండి...!

సైబర్ క్రైమ్ పై గ్రామస్తులకు అవగాహన కలిగిస్తున్న పోలీసులు

సైబర్ క్రైమ్ పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గొడవలకు దూరంగా ఉండాలని సమస్య ఏదైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని మల్కాపురం గ్రామ ప్రజలకు గ్రామీణ పోలీసులు తెలియజేశారు. గురువారం గ్రామంలో ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో గొడవలకు, పేకాటకు, దూరంగా ఉంటూ మద్యానికి బానిస కాకుండా ఉండాలని సైబర్ క్రైమ్ పైన అవగాహన పెంచుకోవాలని మహిళలపై జరుగుతున్న దాడులు, సంఘటనలు నేరాలపై మల్కాపురం గ్రామ ప్రజలకు గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు అవగాహన కల్పించడం జరిగింది.

సోషియల్ మీడియాలో అసభ్యకరమైనపోస్టులు

పోలీసులకు ఫిర్యాదుచేసిన వైసీపీ నాయకులు

ధర్మవరం, ఫిబ్రవరి20,ప్రభాతవార్త

వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్‌కు పిర్యాదుచేస్తున్న వైసీపీ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు గురువారం వైసీపీ నాయకులు పిర్యాదు. చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అమ్మాయిలపై అసభ్యకరంగా ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ ను వారు కోరారు. సీఐని కలిసిన వారిలో న్యాయవాది ఫకృద్దీన్, వైసీపీ నాయకులు గుర్రంశ్రీనివాసరెడ్డి,మాసపల్లిసాయికుమార్, చందమూరినారాయణరెడ్డి, గజ్జల శివ,చాంద్ బాషా, చౌడప్ప పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ నిర్వహిస్తున్న డిఆర్పిలు

కొత్తచెరువు ఫిబ్రవరి 20. ప్రభాతవార్త

బుక్కపటం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 120 రోజులు సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 71 మంది అంగన్వాడి కార్యకర్తలకు డిఆర్పిలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అంగనవాడి కార్యకర్తలకు విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాల పైన వివిధ రకాల బోధన ఉపకరణాలు ఉపయోగించి బోధన అభ్యసనం పై శిక్షణ నిర్వహించారు ప్రొజెక్టర్ ద్వారా బోధన అభ్యసన సామర్థం బోధించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్ కోర్స్ డైరెక్టర్ ఎన్ మోహన్ బాబు, డిఆర్పీలు ఈ కృష్ణారెడ్డి, పి.రాజేష్, కే.శ్రావణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన ఎస్ఐ శివ

బెలుగుప్ప, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్న ఎస్ఐ శివ

మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలకు గురువారం ఎస్ఐ శివ 41 మంది పదో తరగతి విద్యార్థులకు మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు విద్యా సామాగ్రి ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పోలీస్‌స్టేషన్ నుంచి అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరత్నభాయి, ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

03ATP20_03ATP20.qxd 20-02-2025 PM 11:08 Page 1

ఫిబ్రవరి 8న జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

ప్రతిభా వంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్‌ఫుల్ డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 మసీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవు తోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్‌కి ఆహ్వానిస్తోంది.

డ్రామా జూని యర్స్ సీజన్-8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సుగల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయ వంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ తోపాటు చక్కగా పాట లు పాడిఆ లరించే పిల్లల కోసం ఆన్‌గ్రౌండ్ ఆడియన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్‌లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 23న) రోజు, హోటల్ రాజహంస, ఆర్టిసి బస్టాండ్ ఎదు రుగా, నారాయణ ఈ-టెక్నో స్కూల్ వక్క, అనంతపురంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడుతాయి. ఏవైనా సంద హాలు ఉంటే 9032581717 నెంబర్‌కు కాల్ చేయాలని తెలియజేశారు.

డ్రామా జూనియర్స్ పోస్టర్

వీలైనంత త్వరగా చిత్తడి నేలలను గుర్తించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జిల్లాలో వీలైనంత త్వరగా చిత్తడి నేలలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి చిత్తడి నేలల పరిక్షణ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఎఫ్ఒ విగ్నేష్ అప్పారావుతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్రమణకు గురైన చిత్తడి నేతలను తొలగించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. చిత్తడి నేతలను గుర్తించేందుకు ప్రణాళిక రూపొందించాలని ఫేస్-1లో హైలెట్ ప్రాతిపదికన మార్చి 10వతేదీ నాటికి జిల్లాలో 15 గుర్తించదగిన చిత్తడి నేలల కోసం నోటిఫికేషన్ ప్రతిపాదనలు తయారు. సమర్పణ చేయాలన్నారు. ఫేస్-2 ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ తయారీతో పాటు మే 10 నాటికి జిల్లాలో మరో 100 నోటిఫికేషన్ ప్రతిపాదనలు తయారీ, సమర్పణ చేసేలా చూడాలని, 3వ దశలో ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ తయారీతో పాటు జూలై 10 నాటికి మన జిల్లాలో మిగిలిన నోటిఫికేషన్ ప్రతిపాదనలు తయారీ, సమర్పణ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిఎఫ్ఒ విగ్నేష్‌అప్పారావు మాట్లాడుతూ చిత్తడి నేలలను రక్షించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిత్తడి నేలల నియమం 2017 యొక్క నిబంధనలను తెలిపా రు. జిల్లాలో చిత్తడి నేలల గుర్తిం పు, సరిహద్దులు, నోటిఫికేషన్, పరిరక్షణలో పాల్గొన్న ప్రక్రియ ను కూడా క్లుప్తంగా వివరిం చారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఏ.మలోల, ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్‌బాషా, సర్వే ఏడి రూప్లనాయక్, జిల్లా పర్యాటకశాఖ అధికారి జయకుమార్‌బాబు, ఫిషరీష్ డిడి శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మెగా డిఎస్సీ విడుదల చేయాలి, ప్రభుత్వ శాఖ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మెగా డిఎస్సీ విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ నేతలు పేర్కొన్నారు. అనంతపురం సిపిఐ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, గ్రూప్ 1, 3 పోస్టులు ఏపిపిఎస్సీ ద్వారా ఇయర్ క ఆ్యలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలి, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి ప్రైవేటీకరణను విర మించుకోవాలి. కడప హుక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల నిర్వహించి వారి ఉపాధికి తోడ్పాడలన్నారు. కల్తీ ఆహారాలపై నిబంధనలు విధించి కల్తీ ఆహారాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుద్యోగులను విద్యార్థులను ప్రజలను ఆదుకోకపోతే అఖిల భారత యువ జన సమాఖ్యగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడానికి ఇప్పుడు సిద్ధం గా ఉంటామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

: మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నేతలు

జిల్లా వ్యాప్తంగా 63 గ్యాస్ ఏజెన్సీలు

- ఇప్పటి వరకు 98 శాతం ఉచిత సిలిండర్లు పంపిణీ జరిగింది
- జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఏ.జగన్‌మోహన్‌రావు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా 63 గ్యాస్ ఏజెన్సీల్లో 5,05,831 గ్యాస్ కనెక్షన్లు వున్నాయని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఏ.జగన్‌మోహన్‌రావు తెలిపారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్లపైనే అనేక అంశాలను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు 4,10,079 మంది ఉచిత సిలిండర్లను వినియోగదారులు ఉపయోగించుకుంటున్నారన్నారు. 98 శాతం మంది ఉచిత సిలిండర్లు వినియోగదారులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా 3,98,781 మందికి ఉచిత సిలిండర్లు పంపిణీ జరగాల్సి వుందన్నారు. జిల్లా కేంద్రంలో 6 ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలు వున్నాయన్నారు.

అలాగే ఏపిపిఎల్ 4 ఏజెన్సీలు, 3 భారత్ ఏజెన్సీలు, మొత్తం 13 ఏజెన్సీలు జిల్లా కేంద్రంలో వున్నాయన్నారు. ఇందులో దీపం కనెక్షన్లు కింద 2,26,726 కనెక్షన్లు, పిఎంఈవై పథకం కింద 17,143 మంది, పిఎస్ఆర్ పథకంలో 37,257 మంది జనరల్ కనెక్షన్లు 4,26,775 మందికి వున్నాయన్నారు. ఇందులో ఉద్యోగుల కనెక్షన్లు ఎక్కువగా వున్నందున ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో పూర్తిస్థాయిలో కొంచెం జాప్యం జరుగుతోందన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్లు అర్హులందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రెండు శాతం ఉద్యోగస్తుల కనెక్షన్లను బ్యాంకు లింకేజ్ కాని కనెక్షన్లు వున్నాయన్నారు. మార్చి లోగా సిలిండర్లకు అర్హులుగా వున్న వారు అప్లై చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

జిల్లా పౌరసరఫరాల కార్యాలయం

రేపు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈ నెల 22న అనంతపురం పట్టణంలోని జిల్లా కన్వెన్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల సమావేశాన్ని నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ తెలిపారు. గురువారం నగరంలోని ఉపాధ్యాయ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదికను త్వరగా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎంఆర్‌పి ఎస్ జిల్లా అధ్యక్షులు హెచ్‌బి హరిగోపాల్, ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎంఎస్‌పి సీనియర్ నేత పెద్దరాజు, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బానాసి శీనా, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్, మాదిగ మహిళ నాయకురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, కొమ్మూరి సునీత, బుడగ జంగాల నేత అంజి, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మంజు, శింగనమల ఓబులేసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నేతలు

పిల్లల సంరక్షణ విద్య మానవ సమాజంలో అంతర్భాగం

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మినారాయణమ్మ, రామలక్ష్మమ్మ
- ముగిసిన అంగన్‌వాడి కార్యకర్తల జ్ఞానజ్యోతి శిక్షణ

పామిడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పిల్లల సంరక్షణ విద్య మానవ సమాజంలో అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మినారాయణమ్మ, రామలక్ష్మమ్మ పేర్కొన్నారు. 3 ఏళ్ళ నుండి 6 ఏళ్ళలోపు పిల్లలకు ఆట పాటలతో విద్యను మెరుగుపరచటానికి అంగన్‌వాడి కార్యకర్త లకు పట్టణ శివారు ప్రాంతంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న 120 రోజుల జ్ఞానజ్యోతి శిక్షణలో బాగంగా గురువారం 6వ రోజు శిక్షణా కార్యక్రమాలు ముగిశాయి. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మి నారాయ ణమ్మ, రామలక్ష్మమ్మ మాట్లాడుతూ బాల్య సంరక్షణ విద్య అనేది జననం నుండి 8 ఏళ్ళలోపు పిల్లల మద్య సరంక్షణ విద్య అభివృద్ధిని సూచిస్తుందని తెలిపారు. విద్యాహక్కు ప్రాథమిక మాద్యమిక ఉన్నత ప్రాథమిక విద్య స్థాయిలకు సంబందించినదిగా గుర్తించినప్పటికీ ఈ మానవ హక్కు బాల్యం అంతటా వర్తిస్తుందని గుర్తించ టం చాలా అవసరం అన్నారు. మానవ జీవిత కాలంలో అత్యంత వేగవంత మైన శారీరక అభిజ్ఞా సామాజిక భావోద్వేగ వృద్ధిని తెలియజేసి ప్రారంభ బాల్యాన్ని కీలకమైన అభివృద్ధి దశగా అర్థం చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు కుటుంబాలు సరంక్షకులు విస్తృత సమా జాల మద్దతుతో పిల్లలకు సంరక్షణ విద్య యొక్క మిశ్రమం అవసరం అంటూ ఇది ఒక ముఖ్యమైన అర్దవంతమైన దశను ఏర్పరచి ఒక వ్యక్తి జీవితాంతం ఇతర మానవ హక్కుల సాక్షాత్కారాన్ని ప్రభావి తం చేస్తుం దన్నారు. పిల్లల శారీరక మానశిక మేధో అభివృ ద్ధిని మెరుగుపరచటమే లక్ష్యంగా అంగన్‌వాడి కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎన్‌జిఓలు రాఘవేంద్ర, శ్రీనివాసరా వు, మురళీ, పామిడి, ఎద్దులపల్లి సెక్టార్ల అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

శిక్షణలో ప్రయోగాలను ప్రదర్శిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు.

10వ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఒంటి పుట్ట బడులు ప్రారంభించాలని 10వ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ప్రసాద్‌బాబుని కలిసి సమస్యలను తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంత పురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఫిబ్రవరి మాసం నుంచే ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నది, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రైవేట్ క ఆర్పోరేట్ విద్యా సంస్థలలో ఒంటిపూట బడులు నిర్వహించాలని డిఈఓని కోరారు.

డీఈఓ ప్రసాద్ బాబుకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి వైబివై బిపిటిఎ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం విజిలెన్స్ అధికారులు అనంతపురం జిల్లా కనేకల్ గ్రామం, రాంనగర్‌లో గల జంగం బసవరాజుకు చెందిన ఇంటి సమీపంలోని హైచర్ వాహనం తనిఖీ చేసి పావగడ, కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా వుంచిన 130 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు నిమిత్తం కనేకల్లు సిఎస్‌డిటి, రెవెన్యూ అధికారులకు స్వాధనపర్చడం జరిగిందన్నారు. నిందితులు జంగం బసవరాజు, కనేకల్ గ్రామం వేణుగోపాల్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ కె.శ్రీనివాసులు, డిసిటిఓ బి.సుధాష్‌కుమార్, బి.మహబూబ్‌బాష, కనేకల్ మండల, రెవెన్యూ సిబ్బంది పాల్గొ న్నారు.

స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

- తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కెజిబివి పాఠశాలలో గురువారం తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గతంలో నిర్వహించిన కంటి పరీక్షల ఆధారంగా కంటి లోపాలు ఉన్న 25 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని వంట శాలను విద్యార్థులకు అందించే బోజనాన్ని కెజిబివిలో భోజనాన్ని, వంట పాత్రలను తనిఖీ చేసి శుభ్రతపైన, పౌష్టికాహారంపైన సిబ్బం దికి డాక్టర్ శంకర్‌నాయక్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, ఏఎన్ఎం శైలజా, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కెజిబివిలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న దృశ్యం

ఈ నెల 22న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

- ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారీ పిలుపు

రాప్తాడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈ నెల 22న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండని ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారీ పిలుపునిచ్చారు. రాప్తాడు మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పిఎస్ విహెచ్‌పిఎస్ నాయకులతో ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని బల్ల ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సు జరుగుతుందని ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా కృష్ణమాదిగ పాల్గొంటున్నారని కావున మండలం నుండి జిల్లా నుంచి వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారి పిలుపునిచ్చారు. ఆమెతోపాటు విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మండల అధ్యక్షులు నరసింహులు, ఎల్లమ్మ, లక్ష్మిదేవి, వెంకటరాముడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారి

గోకులం షెడ్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్లను గురువారం ఎంపిడిఓ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడుతూ.. షెడ్డు నిర్మాణం పూర్తి అయినందున బిల్లు పూర్తి అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడుతూ.. వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిసి గంగాధర్, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

గోకులం షెడ్డును పరిశీలిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

ప్రతి గ్రామంలో కూలీలకు పనులు కల్పించండి

- ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏపిఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధిహామీ పథకం అమలుపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి వందరోజుల పనులు పూర్తి చేయాలని ఆయన ఉపాధిహామీ సిబ్బందికి ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

ఆధార్ సెంటర్‌ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి.

కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా

అనంతపురం రూరల్, ఫిబ్రవరి20ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట పంచాయితీలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండు రోజుపాటు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1పంచాయితీ కార్యదర్శి యు.హిదయ తుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుకుంట పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు,చేర్పులు,మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్,పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు.ఇలాంటీ కార్యక్రమానికి శ్రీకార ం చుట్టీన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలందరు రుణపడింటారన్నారు.

ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న యు.హిదయతుల్లా

కార్పొరేషన్ స్థలాలు కబ్జా దారుల నుంచి కాపాడండి

మున్సిపల్ కమిషనర్ బాలస్వామి కి వినతి పత్రం అందజేసిన సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు

అనంతపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త కార్పొరేషన్ స్థలాలు కబ్జా దారుల నుంచి కాపాడండి నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాలస్వామి కి వినతి పత్రాన్ని గురువారం మున్సిపల్ కార్యాలయంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు అందజశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంత పురము నగర పాలక సంస్థకు చెంది న వివిధ సర్వే నెంబర్లు గల కార్పొరేషన్ స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయి అన్నారు.నగర పాలక సంస్థకు చెందిన స్థలాలకు కంచెలు వేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. గత కమీషనర్ నిర్లక్ష్యం వల్ల అనం తపురం నగరంలో ఈ మధ్యకాలంలో కావున తమరు వెంటనే స్పందించి నగర పాలక సంస్థకు సంబంధించిన స్థలాలను కాపాడాలని అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీగా వినతి పత్రంలో కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ సహాయ కార్యదర్శులు బి. రమణ, అలి పిర,

కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

సిపిఐ పార్టీని బలోపేతం చేద్దాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ పార్టీని బలోపేతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో సిపిఐ శాఖ జనరల్ బాడీ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు మునిస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. పేదబడుగు బలహీన వర్గాల కోసం పేదల సంక్షేమం కోసం నిత్యం పోరుబాట కొనసాగించడమే సిపిఐ పార్టీ లక్ష్యమని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ కమ్యునిస్టు పార్టీ అన్నారు. నిత్యం రేషన్‌కార్డుల సమస్యలు, ఉపాధి హామీ కార్మికుల సమస్య లు, కార్మికుల హక్కుల కోసం పోరాటంలో ముందుండి హక్కులు సాధించ డం జరుగుతోందన్నారు. శాఖ కార్యదర్శిగా రామలక్ష్మి, సహాయ కార్యదర్శిగా మల్లక్కలతోపాటు 9 మందిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నియోజకవర్గ నాయకు లు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం మధు, రామలక్ష్మి, శీన, పెద్దన్న, సరోజమ్మ, నాగమునెమ్మ, మల్లక్క, మం జుళ, నారాయణమ్మ, చౌడేశ్వరమ్మ, ఎర్రమ్మ, ప్రమీళ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

జెఎన్

04ATP20_04ATP20.qxd 20-02-2025 PM 11:10 Page 1

ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్య సంస్థలను ఆధునీక కాలనికి అనుగుణంగా మెరుగు పర్చాలి

- పారిశ్రామిక అవసరాలతోపాటు దేశాభివృద్ధి..ఎంపి లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్య సంస్థలను ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగు పరిస్తే పారిశ్రామిక సంస్థలకు అవసరాలు తీరడంతో పాటు దేశ అభివృద్ధి చెంది యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది. బుధవారం అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ బాలురు, బాలికల సాంకేతిక విద్యా సంస్థలను సందర్శించి అనంతపురం పార్లమెంట్ సభ్యులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఐటిఐలో ఇండస్ట్రీ నిపుణులు తయారు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలానికి తగ్గట్టుగా సాంకేతిక విద్యను మరింత అభివృద్ధి చేసుకుంటే విద్యార్థి విద్యా ర్థులకు ఎన్నో అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఐటిఐ ఉపాధ్యాయులకు (సీనియర్ జూనియర్ ఇన్స్పెక్టర్లకు), విద్యార్థులకు తగు సూచనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి కొటారి కుష్బూ, ప్రభుత్వ బాలికల, బాలుర ఐటిఐ సంస్థల ప్రిన్సిపాల్ శ్రీ రామ్మూర్తి, నందకుమార్, ఉపాధ్యాయులు, గాయత్రిదేవి, మురళీధర్, రంజిత్ కుమార్, స్థానిక నాయకులు, సత్యరామ్, నరసింహులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో పరిశీలిస్తున్న ఎంపి లక్ష్మినారాయణ

కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మినారాయణ

రేషన్ డీలర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు..

ప్రజలకు అందుబాటులో ఉండి బియ్యం సరఫరా చేయండి - ఎమ్మెల్యే అమిలినేని.

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రేషన్ డీలర్లు అవినీతి, అక్రమాలకు తావు లేకుండా గ్రామాల్లో ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంచాలని అలా కాకుండా ప్రజలకు ఇబ్బందులు పెట్టి ఇటు పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

గురువారం ఎమ్మెల్యే కార్యలయం ప్రజావేదిక వద్ద నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లతో ఆర్డీఓ, తహాసీల్దార్, టీడీపీ అన్ని మండలాల అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎక్కడైనా ఏ రేషన్ దుకాణా నికి అయిన బియ్యం తక్కువ వచ్చిన వెంటనే సంబంధిత అదికారుల దృష్టికి తీసుకె ళ్ళాలని, అలా కాకుండా మాకు బియ్యం తక్కువగా వచ్చాయని ప్రజలకు తగ్గించి వేయకూడదని స్పష్టం చేశారు. గ్రామాల్లో రేషన్ డీలర్ల పాత్ర ప్రత్యేకమైనదని, పార్టీని మరిం త బలంగా తయారు చేసేం దుకు కృషి చేయాలన్నారు.

ప్రజా వేదికలో మాట్లాడుతు ఎన్న ఎమ్మెల్యే అమిలినేని

గ్రూప్ 2 పరీక్షల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఐ.ఏ.ఎస్

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈ నెల 23వ తేది ఆదివారం నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలో రోటరీపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటీ కళాశాలలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ ఎస్ఆర్ఐటీ కళాశాలలో గ్రూప్2 పరీక్షలకోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. అనంతపురం నుంచి ఎస్ఆర్ఐటీ కళాశాలకు పరీక్ష జరిగే రోజు అభ్యర్థులు సౌకర్యార్థం అదనపు బస్సు లను ఏర్పాటుచేయాలని సూసించారు. పరీక్ష సమయంలో అభ్యర్థి బుక్లెట్ సంబందిత అభ్యర్థికే వెళ్లేలా చూసుకోవాలన్నారు. కళాశాలవద్ద ఎక్కువ టీంలను ఏర్పాటుచేసుకొని ప్రిస్కింగ్ జాగ్రతగా చేయాలని పరీక్షలను మండల తహశీల్దార్ మానిటర్ చేయాలన్నారు. కళాశాలలోని సీసీటీవీ కెమెరాలు అన్ని పనిచేసేలా చూడాలని ఇక్కడి నుంచి సీసీటీవీల ఫీడ్ కలెక్టరేట్ కూడ అందించాల న్నారు. ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ పరీక్షలు జరిగే మిగతా వెన్యూకేంద్రాలను కూడ తనిఖీ చేయాలని అన్ని ఏర్పాట్లు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కళాశాలలో నిస్ట్రాంగ్ రూంని జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, పిఆర్ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ఎస్ షరీఫ్, ఎస్ఓ శంకర్‌రావు, ఎస్ఆంఐటీ గ్రూప్2 పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ బాలకృష్ణ, అడిషనల్ చీఫ్ సూపరింటెండ్‌ంట్ శ్రీనివాసులు, తహశీల్దార్ పుణ్యవతి, ఎస్ఐ శేషగిరి తదితిరులు పాల్గొన్నారు.

తరగతిగదులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,

అక్షరాస్యత పెంపునకు " ఉల్లాస్ "

పైలట్ ప్రాజెక్టుగా పది మండలాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం - ఆ పది మండలాల్లో 18,670 మంది నిరక్షరాస్యులు గుర్తింపు - బోధించడానికి 1866 మంది వాలంటీర్లు ఎంపిక - ప్రతి రోజు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు తరగతులు - వయోజన విద్యాశాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో కార్యక్రమం అమలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నిరక్షరాస్యలను నిర్మూలించి అక్షరాస్యతను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్టుగా పది మండలాలను ఎంపిక చేసి అందులో నిరక్షరాస్యులను గుర్తించింది. వీరికి బోధించడానికి వాలంటీర్లను కూడా ఎంపిక చేసి ఉల్లాస్ సెంటర్లలో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. అనంతపురం జిల్లాలో అక్షరాస్యత తక్కువుగా ఉన్న పది మండలాలు శింగనమల, పెద్దవడగూరు, డి.హీరేహాల్, బొమ్మనహాల్, నార్పల, బుక్కరాయసముద్రం, బ్రహ్మసముద్రం, గుమ్మగట్ట, విడపనకల్లు, వజ్రకరూర్ మండలాలను ఉల్లాస్ కార్యక్రమానికి వయోజన విద్యాశాఖ, డీఆర్‌డీఏ అధికారులు ఎంపిక చేశారు. ఆ మండలాల్లో నిరక్షరాస్యులను గుర్తించడానికి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి 18,670 మంది (15 సంవత్సరాలు పై బడిన వారు) ని గుర్తించారు. ఇందులో డ్వాక్రా సభ్యులతో పాటు మండల, జిల్లా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, సహాయకులు, ఎండియం వర్కర్లు, రాత్రి కాపలాదారులు, అంగన్‌వాడి కేంద్రాల్లోని ఆయాలు ఉన్నారు. పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ (టీచర్) చొప్పున 1866 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఆర్థిక, డిజిటల్‌పై అవగాహన పెంచేలా టిసిఎస్ వారు వీడియో రూపంలో పాఠాలను తయారు చేసి వాటిని వాలంటీర్లకు పంపిస్తున్నారు. ఆ వాలంటీర్లు కూడా ఆ వీడియో పాఠాలను ఉల్లాస్ సెంటర్లలో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ప్లే చేసి చూపించి, అర్థం అయ్యేలా బోధిస్తున్నారు. నిరక్షరాస్యులు అందరికీ ఒక్కొక్కరికి అక్షర వెలుగు అనే ఒక పుస్తకాన్ని కూడా పంపిణీ చేశారు. ఈ వంద రోజులు బోధించడానికి ఒక్కొక్క వాలంటీర్‌కు ప్రభుత్వం రూ.400లను కూడా చెల్లించింది. ఈ కార్యక్రమాన్ని నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ-2020కి అనుగుణంగా ఐదు విభాగాలు ప్రాథమిక అక్షరాస్యత-సంఖ్యా శాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతరం విద్యగా విభజించారు. జిల్లా అధికారులు గుర్తించిన నిరక్షరాస్యులకు డిసెంబర్ 5వ తేదీ నుండి వంద రోజుల పాటు తరగతులు జరుగునున్నాయి. అఖరి రోజు ఎన్ఐఓఎస్ పరీక్ష కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్లు, ఏడీ, డీడీ పర్యవేక్షణ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొన్ని మండలాలను మాత్రమే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. అందరి సహకారంతో ఉల్లాస్ కార్యక్రమం విజయవంతం అయితే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కూడా అమలు చేసే అవకాశం వుంది.

నిరక్షరాస్యతను నిర్మూలించడానికే : వయోజన విద్యాశాఖ డీడీ ఆంజినేయులు

నిరక్షరాస్యతను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఈ కార్యక్రమం వయోజన విద్యాశాఖ, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతోంది. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని పది మండలాలు ఎంపిక చేసి 18,670 మంది నిరక్షరాస్యులను గుర్తించాము. వీరికి బోధించడానికి పది మందికి ఒక వాలంటీర్ చొప్పున 1866 మందిని ఎంపిక చేశాము. ఉల్లాస్ సెంటర్లలో టిసిఎస్ వారి సహకారంతో వీడియో రూపంలో ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యత అంశాలపై వాలంటీర్లు బోధిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తున్నాం.

ఉల్లాస్ సెంటర్‌లో నిరక్షరాస్యులతో మాట్లాడుతున్న డీడీ ఆంజినేయులు



నిరక్షరాస్యులకు అందజేసిన పుస్తకం

కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పెనుకొండ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గత అసెంబ్లీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు .గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ నిర్వహించిన ఇంటి స్థలాల దరఖాస్తుల పూరింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాస స్థలము ఇస్తామని అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి 5,00000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తా మని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి ఎనిమిది నెలలు పూర్తయిన హామీ నెరవేర్చకపోవడంతోసిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని పేదల నుంచి అర్జీలు నుజిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లందు ఇవ్వడానికి సిపిఐ దరఖాస్తులను నింపు కార్యక్రమం చేపట్టిందన్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొని ఇల్లు లేని నిరుపేదల కోసం వారి యొక్క దరఖాస్తులను నింపి లబ్దిదారులకు అందజేశారు వీటన్నింటిని మార్చి మూడవ తేదీ పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అందజేయడానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు,

అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పేదల నివాస స్థలానికి కూటమి ప్రభుత్వము చెప్పిన మాట ప్రకారము నివాస స్థలాలు కొనడానికి ప్రత్యేకంగా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి సూచనలు చేస్తున్నామని వారు బడ్జెట్లో ఇంటి పట్టాల కోసం ఇంటి నిర్మాణాల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీల కోసం ముందు జాగ్రత్తగా బడ్జెట్ కేటాయింపులు జరిగితే వారి యొక్క మాట ప్రకారం పేదలకు నివాసస్థల మంజూరు చేయటానికి సులభం అవుతుందని తెలిపారు, ప్రభుత్వము మా యొక్క సలహాలు సూచనలు పాటిస్తే వారు చెప్పిన మాట నెరవేర్చటానికి వీలుగా ఉంటు ందని లేదంటే ప్రభుత్వం చెప్పిన ప్రకారము పేదలకు చెప్పిన మాట నెరవేర్చకపోతే పేదలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తన తెలిపారు, ఇంతవరకు తాసిల్దార్ కార్యాలయంలో మరియు కలెక్టరేట్ నందు వినతి పత్రాలు మాత్రమే ఇస్తున్నామని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పేదల ఆశయాలు కొనసాగించాలని లేకపోతే పోరాటాలు చేయవలసి వస్తుందని తెలిపారు, కార్యక్రమంలో, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ నాయకులు చాంద్ బాషా, నరసింహులు, వెంకటేశులు కిష్టప్ప మల్లికార్జున,, లింగారెడ్డి, రామకృష్ణ, రామాంజినప్ప, ఆంజనేయులు, రంగ నాథ, ఆంజనేయులు, వెంకటరమణ, ఇతర అనుబంధ సంస్థలు నాయకులు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దరఖాస్తులు పూర్తి చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

దక్షిణ భారతదేశంలో మానవకృతిలో దర్శనమిస్తున్న హేంజేరు సిద్ధేశ్వరస్వామి

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న దేవాలయం - పురావస్తు శాఖ నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయం - భక్తులకు అన్ని వసతులు కల్పించడానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు ప్రత్యేక దృష్టి

అమరాపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలో మానవకృతిలో శివుడు భక్తులకు దర్శనమివ్వడం హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి దేవాలయం యొక్క విశిష్టతగాచెప్పవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శిలా శాసనాలకు శిల్పకళాలకు కాణాచిగాను 6,7వ శతాబ్దానికి చెందిన నోళంబ రాజుల పరిపాలన సమయంలో నిర్మించిన సిద్ధేశ్వర స్వామి దేవాలయం ఆంధ్ర, కర్ణాటక ,తమిళనాడు ప్రాంతానికి చెందిన భక్తులకు కొంగుబంగా రంగా విరాజిల్లు తుంది. ప్రపంచంలో ఎక్కడ చూసినా ఈశ్వరుడు లింగాకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు కానీ, ఇక్కడ మానవాకృతిలో ఈశ్వరుడు చతుర్భుజాకారంలో కుడి ప్రక్కన త్రిశూలం, అభయహస్తం ,ఎడమ పక్కన అక్షయ పాత్ర ,డమరుకం ధరించడంతోపాటు శివుడు స్మశానవాసుడు కాబట్టి పుర్రెలను తన కంఠంలో మాలగా ధరించుకొని వచ్చే భక్తులకు సిద్ధాసనుడై అభయమిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చడంలో తీర్చడంలో సిద్ధేశ్వరుడు ప్రసిద్ధిగాంచారు. ముఖ్యంగా శిల్పకళలకు కాణాచిగా హేమావతి ప్రఖ్యాతి గాంచింది. ఈ దేవాలయ ప్రాంగణం దాదాపు 14 ఎకరాలు ఉండగా ఇందులో దొడ్డేశ్వర స్వామి, విరుపాక్షేశ్వర ,మల్లేశ్వర, కాలభైరవ ,వినాయక, నవకోటమ్మ దేవాలయాలు ఉన్నాయి. నోలంబరాజుల కాలంలో హేమావతి రాజధానిగా విరాజిల్లుతూ ఆనాడు ఆంధ్ర కర్ణాటక తమిళనాడు ప్రాంతాల్లో ఉన్న దాదాపు 36వేల గ్రామాల్లో హేమావతి రాజధాని పరిపాలన సాగించినట్లు ఇక్కడి శిలా శాసనాలు ద్వారా తెలుస్తో ంది. ఆ సమయంలో వేద పాఠశాలలు నృత్య కళ శిల్పకళల విశ్వవిద్యా లయాలు కూడా నిర్వహించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. హేమావతి గ్రామ పరిధిలో ఎక్కడ తవ్విన కూడా శివలింగాలు నంది విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. పురావస్తు శాఖ వారు మ్యూజియం ఏర్పాటు చేసి త్రవ్వకాల్లో బయటపడిన విగ్రహాలు శిలా శాసనాలను అందులో భద్రపరి చారు. శిథిలావస్థకు చేరిన దేవాలయ కట్టడాలునోళంబ రాజుల కాలంలో నిర్మించిన హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి దేవాలయం దాదాపు నిర్మాణం చేపట్టి 1300 సంవత్సరాలు గడిచినట్లు చరిత్రకారులు ఇక్కడి శాసనాలను బట్టి తెలియజేస్తున్నారు. నేటికి కూడా ఆనాడు నోళంబ రాజులు నిర్మాణం చేసిన కట్టడాలు దర్శనమిస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన కట్టడాలు నేటికీ భక్తులకు దర్శనమిస్తుండటంతో నూతనంగా దేవాలయాన్ని నిర్మాణం చేపట్టడానికి ముందడుగు వేసే భక్తులు వేలాదిగా ఉన్నా కూడా కేంద్ర పురావస్తు శాఖ అనుమతి లేకపోవడంతో ఆనాటి దేవాలయాలు నేడు భక్తులకు దర్శనమిస్తున్నాయి. భారీ వర్షాలకు దేవాలయ ప్రహరీ కూడా కూలిపోవడం జరిగింది. దీని ద్వారా దేవాలయానికి భద్రత కొరవడిన కూడా పురావస్తు శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సుదూ ర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మరు గుదొడ్లు స్నానపు గదులు లేక ఇబ్బందులు పడుతున్న సమాచారం తెలుసుకొని ప్రస్తుతం దేవాలయ ప్రాంగణంలో వచ్చే భక్తుల సౌకర్యార్థం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చొరవ తీసుకొని మరుగుదొడ్లు స్నానపు గదులను ఏర్పాటు చేశారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సమన్వయ కమిటీ సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అధికారులను ఆదేశించడంతో గతంలో మాదిరి కాకుండా ఈసారి బ్రహ్మోత్సవాలు ఆదర్శంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 26 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం .. హేంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి మార్చి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ ఈవో బి. నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కే. కరేగౌడ్ లు తెలిపారు. ఈనెల 26న మహాశివరాత్రి , 27న భానుపల్లకి ,28న అగ్నిగుండం, మార్చి 1 సిడిమాను ఉత్సవం, 2న చిన్న రథోత్సవం, 3న బ్రహ్మరథోత్సవం, 4న వసంతోత్స వం, 5న శ్రీనివాస కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరఫున పారిశుద్ధం మోలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. హలుకూరు శ్రీ సిద్ధేశ్వర స్వామి సేవాసమితి అధ్యక్షులు హలుకూరు గ్రామవాసి బెంగళూరులో స్థిరపడిన శ్రీధర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక హేంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో విచ్చేసే భక్తులకు దాహార్తిని తీర్చడానికి త్రాగునీరుతో పాటుమజ్జిగలు, పానకం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి అన్నదాసో హ సమితి ఆధ్వర్యంలో దాసోహ కేంద్రం నందు 2004 సంవత్సరం నుండి విచ్చేసి భక్తులకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు హేమావతి అశ్వత్ నారాయణ, సభ్యులు కుమార్ స్వామి తెలిపారు. ప్రతినిత్యం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం జరుగుతుందని స్వామివారి ప్రత్యేక వారమైన ఆదివారం దాదాపు 300 పైచిలుకు భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక కౌంటర్ల ద్వారా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అశ్వత్ నారాయణ, కుమార్ స్వామిలుతెలిపారు.

సిద్ధేశ్వర స్వామి మూలవిరాట్

దేవాలయ ముఖచిత్రం,

దేవాలయ ప్రాంగణం,

అంతర్జాతీయ అవార్డు అందుకున్న బీసీ రమేష్ గౌడ్

- సామాజిక, రాజకీయ, వ్యక్తిగత కేటగిరిలో ఎంపి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సామాజిక, రాజకీయ, వ్యక్తిగత కేటగిరిలో అనంతపురం నగరానికి చెందిన చిట్లూరి బీసీ రమేష్ గౌడ్ అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. ఈనెల 19న బుధవారం దుబాయ్‌లోని అట్లాటీస్ దిఫాం జుమేరియాలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో బీసీ రమేష్ గౌడ్ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లండన్ సంస్థ ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాలలో అసమానమైన ప్రతిభా పాటవాలను కనపరిచే వ్యక్తులను గుర్తించి వారి సేవలను కొనియాడుతూ.. దుబాయ్ కేంద్రంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లండన్ సంస్థ ఈ ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డులను అందచేస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది విశ్వవ్యాప్తంగా 88 మంది వ్యక్తులు, సంస్థలు చేసిన సేవలను మననం చేసుకుంటూ, అవార్డులకు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్, అనంతపురం జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ ఒక్కడే ఈ అవార్డుకు ఎంపిక కావడం గమనార్హం.

బీసీ రమేష్‌గౌడ్‌తోపాటు మనదేశం నుంచి కేంద్ర మంత్రి రాందాస్ అథవలి, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ సంతోష్ శుక్లా, దుబాయ్, చైనా, రష్యా, జర్మనీ లాంటి వివిధ దేశాలకు సంబంధించిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅ తిథులు మాట్లాడుతూ రమేష్‌గౌడ్ రాజకీయ నాయకునిగా ఉంటూ సామాజిక సేవను తనవంతు కర్తవ్యంగా భావించి సేవలందించడం తెలిసిందే. నిరుపేదలకు వైద్య సహాయం కోసం ఆర్థిక ఆసరా కల్పించడం నిరుపేద విద్యార్థులు తమ చదు వులను కొనసాగించడానికి వీలుగా వివిధ రూపాలలో ఆర్థిక భరోసా ఇవ్వడం, కుల మతా లకతీతంగా వృద్ధాశ్రయాలలో సేవలు అందించడం, కరోనా సమయంలో నిత్య వసర సరుకులు, అన్నం ప్యాకె ట్లు అందించడంలో బీసీ రమేష్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారని చెప్పవచ్చు. ఈ సామాజిక సేవలకు గుర్తింపుగా వ్యక్తి గత విభాగంలో ఇంటర్నేష నల్ స్థాయి అవార్డుకు ఎంపిక య్యారు. రాజకీయ నాయకుడి కంటే ముందుగా సామాజిక కార్య కర్తగానే రమేష్‌గౌడ్ జిల్లాలో గుర్తింపు పొం దారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, అనంతపురం జిల్లా టాస్క్ పోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం పట్ల జిల్లా, రాష్ట్రస్థాయి నాయకు లతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

దుబాయ్ లో అవార్డ్ అందుకుంటున్న బీసీ రమేష్ గౌడ్.

నకిలీ డాక్యుమెంట్లతో మా భూములు లాక్కునేందుకు పల్లె రఘునాథ్ రెడ్డి, బీజేపీ విష్ణు అండతో జి.ప్రభాకర్ ప్రయత్నాలు - రక్షణ కల్పించాలన్న దంపెట్ల రవి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించడంలో ప్రభాకర్ సిద్ధహస్తుడని, నకిలీ డాక్యుమెంట్లతో ప్రభాకర్ మా భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని బాధితుడు దంపెట్ల రవి ఆరోపించారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో దంపెట్ల రవి మాట్లాడుతూ 2018లో గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి 409, 4291, 4292 సర్వే నంబర్ గల భూమి తాము కొనుగోలు చేసినట్లు తెలిపారు. గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరెక్టర్‌గా ఉన్న ప్రభాకర్ నకిలీ డాక్యుమెంట్ సృష్టించి తన భూమిని ఇతరులకు సేల్ అగ్రిమెంట్ చేశారని ఆరోపించారు. నా భూమి వ్యవహరానికి సంబంధించి 2020లో కియా పోలీసుస్టేషన్‌లో కూడా ఎఫ్ఐఆర్ (03/2020) కూడా చేయడ